ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14.04.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశం ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది.
3. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ అత్యాధునిక లేజర్ ఆధారిత ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించింది.
4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు- ఢిల్లీ క్యాపిటల్స్ పై 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.

-----------------------

**PM-HARYANA**

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్యానాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. హిసార్ నుండి అయోధ్యకు వాణిజ్య విమాన సేవను ప్రారంభించి, హిసార్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. యమునానగర్‌లో దీన్‌బంధు ఛోటు

రామ్ థర్మల్ పవర్ ప్లాంట్ లో 800 మెగావాట్ల విద్యుత్ కర్మాగారం, ముకరబ్‌పూర్‌లో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్, భారత్‌మాల ప్రాజెక్ట్ కింద ఒక వెయ్యి డెబ్బై కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మించనున్న 14 కిలో మీటర్ల రేవారీ బైపాస్ ప్రాజెక్ట్ తో సహ పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

**NSD**

------------------

**AMBEDKAR JAYANTI**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశం ఈరోజు ఆయనకు నివాళులర్పిస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోకసభ స్పీకర్ ఓం బిర్లా, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రముఖులు ఈ ఉదయం పార్లమెంట్ భవన ఆవరణలోని బాబాసాహెబ్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తారు. జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఈరోజు పలు కార్యక్రమాలు జరుగుతాయి. డాక్టర్ అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్తగా, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి తన జీవితాంతం కృషి చేశారు. డాక్టర్ అంబేద్కర్ స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయ శాఖా మంత్రిగా పనిచేశారు. భారత ప్రభుత్వం అంబేద్కర్ సేవలను గుర్తించి, 1990లో దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"ను ఇచ్చి సత్కరించింది.

NSD

-----------------

**PRESIDENT-AMBEDKAR JAYANTI**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తన స్ఫూర్తిదాయక జీవితంలో, బాబాసాహెబ్ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని, తన అసాధారణ విజయాలతో ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందారని రాష్ట్రపతి ఒక సందేశంలో పేర్కొన్నారు. బాబాసాహెబ్‌ను అద్భుత సామర్థ్యాలు గల వ్యక్తిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఆర్థికవేత్తగా, విద్యావేత్తగా, న్యాయనిపుణుడిగా, గొప్ప సామాజిక సంస్కర్తగా ద్రౌపది ముర్ము అభివర్ణించారు. బాబాసాహెబ్ సమ సమాజపు భావాలు గల న్యాయవాది అని, మహిళలు, అణగారిన వర్గాల వారి ఆర్థిక, సామాజిక హక్కులకై జీవితాంతం పోరాటం చేశారని రాష్ట్రపతి అన్నారు. సామాజిక మార్పు, అణగారిన వర్గాల సాధికారతకు బాబాసాహెబ్ విద్యను ఒక ముఖ్య సాధనంగా భావించారని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. వివిధ రంగాలలో బాబాసాహెబ్ చేసిన కృషి భావి తరాలకు స్ఫూర్తినిస్తుందని అంటూ, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆదర్శాలకు అనుగుణంగా సామాజిక సామరస్యం, సమానత్వంతో కూడిన దేశాన్ని నిర్మించడానికి కృషి చేయాలని రాష్ట్రపతి కోరారు.

NSD

-----------------

**EVE. MP - AMIT SHAH VISIT**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, దేశంలో సహకార రంగంలో

పరివర్తనాత్మకమైన మార్పులు వచ్చాయని, ప్రత్యేకంగా సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో ఇది సాధ్యపడిందని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అన్నారు. భోపాల్ లో రాష్ట్ర స్థాయి సహకార సదస్సులో మాట్లాడుతూ అమిత్ షా... ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖలను దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఒక సమీకృత విభాగంగా ఏర్పాటు చేసిందని చెప్పారు. సహకార రంగానికి చెందిన నిబంధనలను ప్రభుత్వం క్రమబద్ధీకరించడంతో, అన్ని రాష్ట్రాలు నమూనా చట్టాలను అమల్లోకి తెచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. సహకార రంగాన్ని పునరుజ్జీవింప చేయడంతో పాటు, సహకార బ్యాంకులు ఇప్పుడు స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను దాటి మరిన్ని సేవలు అందిస్తున్నాయని అన్నారు. 20 రాష్ట్రాల్లో ప్రస్తుతం పని చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు వ్యవసాయ, ఆర్థిక వనరులే కాక ఔషధాల అమ్మకం, నీటి పంపిణి వంటి అనేక కార్యకలాపాలు చేపట్టాయని అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

**DRDO-LASER WEAPON**

భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ అత్యాధునిక లేజర్ ఆధారిత ఆయుధాన్ని

విజయవంతంగా పరీక్షించింది. భారత్ తొలిసారిగా 30 కిలోవాట్ల లేజర్ ఆధారిత ఆయుధ వ్యవస్థను ఉపయోగించి ఫిక్స్ డ్-వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్, క్షిపణులు, స్వార్మ్ డ్రోన్‌లను కూల్చివేసే పరీక్షను విజయవంతంగా చేపట్టింది. దీంతో అమెరికా, చైనా రష్యాతో సహా ఎంపిక చేసిన దేశాల జాబితాలో భారత్ చేరింది. రక్షణ పరిశోధన అభివృద్ధి శాఖ కార్యదర్శి, DRDO చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ.... ఇది ప్రారంభం మాత్రమేనని, ఈ ప్రయోగశాలతో పాటు, ఇతర DRDO ప్రయోగశాలలు, పరిశ్రమలు, విద్యాసంస్థల సమిష్టి కృషి త్వరలోనే గమ్యస్థానానికి తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అధిక శక్తి గల మైక్రోవేవ్‌లు, విద్యుదయస్కాంత పల్స్ వంటి ఇతర అత్యాధునిక వ్యవస్థలను కూల్చివేసే సామర్థ్యాన్ని అందించే అనేక సాంకేతికతలపై కూడా DRDO పనిచేస్తోందని డాక్టర్ కామత్ అన్నారు.

**NSD**

-----------------

**TELANGANA - BHU BHARATI**

భూ భద్రతను బలోపేతం చేయడం, భూ రికార్డులలో పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ భారతి చట్టం, భూ భారతి ల్యాండ్ పోర్టల్‌ను ఈ రోజు జాతికి అంకితం చేయనుంది. నిన్న హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త చట్టం, పోర్టల్‌ను అధికారికంగా ఆవిష్కరిస్తారు. భూమి హక్కులను, ముఖ్యంగా రైతులను కాపాడటానికి ఇది ఒక

ప్రధాన అడుగుగా మంత్రి అభివర్ణించారు. ముందుగా ఈ చట్టం, పోర్టల్ వివిధ జిల్లాల్లోని మూడు ఎంపిక చేసిన మండలాల్లో పైలట్ ప్రాతిపదికన అమలు చేస్తామని, ఫలితాల ఆధారంగా, ఈ ఏడాది జూన్ 2 నాటికి ఈ వ్యవస్థ మొత్తం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

**NSD**

------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు- ఢిల్లీ క్యాపిటల్స్ పై 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముంబై ఇండియన్స్ 206 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించగా, ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌట్ అయింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ముంబై ఇండియన్స్ కు చెందిన తిలక్ వర్మ 59 పరుగులు చేయగా, ర్యాన్ రికెల్టన్, సూర్యకుమార్ యాదవ్, నమన్ ధీర్ లు కూడా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌట్ అయింది.

కాగా ఈరోజు లక్నోలని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

------------------

ఎండ్

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------

**SHUKLA MP-I**
**14.04.2025**

**AMBEDKAR JAYANTI**

The nation pays homage to the Chief Architect of Indian Constitution Dr BR Ambedkar on his 134th birth anniversary today. Several functions have been organised throughout the country to mark the occasion. President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla, ministers, Parliamentarians and other dignitaries will pay floral tributes to Babasaheb at his statue in the Parliament House Complex this morning.

Dr. Bhimrao Ambedkar donned many hats, being social reformer, economist, politician, who dedicated his life for the people. Babasaheb Dr Ambedkar worked steadfast throughout his life to end social and caste discrimination against the marginalised sections of the society. From a humble beginning, he went on to become the first law and justice minister of independent India. He was awarded India's highest civilian honour the Bharat Ratna in 1990 posthumously.

**NET/0412**

**SHUKLA MP-I**
**14.04.2025**

**PRESIDENT - AMBEDKAR JAYANTI**

President Droupadi Murmu has greeted fellow citizens on the occasion the birth anniversary of Dr. B.R. Ambedkar. In a message, the President said that in his inspiring life, Babasaheb created a distinct identity of his own despite facing extreme difficulties and earned respect around the world with his extraordinary achievements. The President described Babasaheb as a man of prodigious abilities and a multifaceted personality,

highlighting that he was an economist, educationist, jurist, and a great social reformer. She said that Babasaheb was an ardent advocate of an egalitarian society and he waged a lifelong struggle for economic and social rights of women and deprived classes.

President Murmu emphasized that Babasaheb considered education as an important tool for social change and empowerment of the downtrodden. She added that his contributions across various fields will continue to inspire future generations to work with commitment for nation-building. The President also urged everyone to pledge to adopt the ideals of Dr. Ambedkar in their lives and work to build a nation that embodies the spirit of social harmony and equality.

**CB/PALLAVI/0512**

**SHUKLA::JAIRAJ** **MP-I**
**14.04.2025**

**TELANGANA - BHU BHARATI**

With an aim to strengthen land security and bring transparency to land records, Telangana state government will be dedicating the Bhu Bharati (भू भारति) Act and the Bhu Bharati Land Portal to the nation later this evening coinciding with the 134th birth anniversary of Dr. B.R. Ambedkar. Revenue Minister P. Srinivasa Reddy announced this at a press conference in Hyderabad. Chief Minister A Revanth Reddy will formally unveil the new Act and the portal. Describing the initiative as a major step towards safeguarding land rights, especially of farmers, the minister emphasised that the Bhu Bharati Act is a fulfilment of the government's promise to clean up land-related irregularities and ensure ownership protection. The portal and Act will be implemented initially in three selected blocks across different districts on a pilot basis. Based on the results, the system will be rolled out in the entire state by June 2nd this year. Minister stressed that, unlike previous administrations, which drafted laws hastily and without public input, the Bhu Bharati Act has been shaped through consultations with farmers, intellectuals, and domain experts. He assured that the new portal is being developed in collaboration with the National Informatics Centre (NIC) and will not disrupt ongoing land registrations. He appealed to the public not to overload the portal by logging in all at once after its launch, warning that such traffic could cause service disruptions.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0548**

**KGS EP-I**

**13.04.2025**

**DRDO-LASER WEAPON**

For the first time, India has showcased its capability to shoot down fixed-wing aircraft, missiles and swarm drones using a 30-kilowatt laser-based weapon system. India has joined the list of selected countries, including the US, China, and Russia, that have shown such a capability. The Centre for High Energy Systems & Sciences CHESS, Hyderabad, a premier Centre of Defence Research and Development Organisation DRDO conducted a successful field demonstration of the Land version of Vehicle mounted Laser Directed Weapon DEW MK-II(A) at Kurnool in Andhra Pradesh today. DRDO said, it defeated the fixed wing Unmanned Aerial Vehicle and Swarm Drones successfully causing structural damage and disable the surveillance sensors. It said, with this successful trial, India has joined the exclusive club of the Global powers who possess the high power Laser DEW System.

Secretary, Department of Defence Research and Development and Chairman DRDO, Dr. Samir V Kamat said, this is just the beginning of the journey. He expressed confidence that the synergy that this lab has achieved with other DRDO labs, industry and academia, it will take to the the destination soon. Dr Kamat said, DRDO is also working on other high energy systems like high energy microwaves, electromagnetic pulse and on a number of technologies that will give the Star Wars capability.

**(BYTE : SAMIR V KAMAT )**

https://x.com/ANI/status/1911371306626326824

**<><>ANUPAM/1945**

**SHUKLA MP-I**

**14.04.2025**

**PM - HARYANA**

Prime Minister Narendra Modi will visit Haryana today on the occasion of Ambedkar Jayanti. He will travel to Hisar in the morning and flag off commercial flight from Hisar to Ayodhya and lay the foundation stone of the new terminal building of Hisar airport. Mr Modi will also address a

public meeting. Thereafter, the Prime Minister will inaugurate and lay the foundation stone of development projects in Yamunanagar and address a gathering on the occasion. Mr Modi will lay the foundation stone of 800 MW modern thermal power unit of Deenbandhu Chhotu Ram Thermal Power Plant at Yamunanagar to boost power infrastructure in the region along with the vision of electricity reaching the last mile. Taking forward the vision of GOBARDhan scheme, the Prime Minister will lay the foundation stone of a Compressed Biogas Plant in Mukarabpur, in Yamunanagar. Mr Modi will also inaugurate the 14.4 km Rewari Bypass project, worth around 1,070 crore rupees under the Bharatmala Pariyojana. It will decongest Rewari city, reduce Delhi-Narnaul travel time by around one hour, and boost economic and social activity in the region.

**CB/PIB/0350**

**SHUKLA MP-II**

**14.04.2025**

**IPL**

Mumbai Indians beat Delhi Capitals by 12 runs in their IPL match at Arun Jaitley Stadium in Delhi last night.
Sent in to bat, Tilak Varma hit a 33-ball 59 to power Mumbai Indians to 205 for five. Ryan Rickelton, Suryakumar Yadav and Naman Dhir also made useful contributions.

In reply, Delhi Capitals were all out for 193 in 19 overs, despite Karun Nair's 40-ball 89. Karn Sharma claimed three wickets, while Mitchell Santner took two wickets. For DC, Vipraj Nigam and Kuldeep Yadav snapped two wickets each, while Mukesh Kumar took one.

In another match yesterday, Royal Challengers Bengaluru defeated Rajasthan Royals by 9 wickets at Sawai Mansingh Stadium in Jaipur. Chasing the target of 174 runs, Royal Challengers Bengaluru scored 175 for the loss of only one wicket in 17.3 overs. Earlier, Rajasthan Royals, put into bat, scored 173 runs for four in stipulated 20 overs.

**NET/CB/0442**

**SHUKLA MP-I**

**14.04.2025**

**AMBEDKAR NAGAR KOTA DELHI TRAIN**

Lok Sabha Speaker Om Birla, Madhya Pradesh Chief Minister Dr Mohan Yadav and Union Minister for Railways Ashwini Vaishnaw flagged off

20155/56 Dr Ambedkar Nagar-Kota-New Delhi Express yesterday. While Mr Birla attended the ceremony in Kota, Dr Yadav and Mr Vaishnaw joined through video conferencing from New Delhi. Union Minister of State for Women and Child Development Savitri Thakur was in Dr Ambedkar Nagar.

In his address, Mr Birla said, the train will be beneficial for education hub Kota in Rajasthan, Spiritual Centre Ujjain, Commercial Centre Indore in Madhya Pradesh. He expressed happiness that the train has been flagged off from birthplace of Dr Ambedkar on the eve of his birth anniversary.

Mr Vaishnaw said, it is an important train as it will connect several crucial places in the country. He said, with this train, Ministry of Railways has started preparations for 2028 Ujjain Kumbh Mela. The Minister said, for Railway projects Madhya Pradesh has been allocated 14 thousand 745 crore rupees and Rajasthan has been allocated nine thousand 960 crore rupees in the Budget.

Ms Thakur expressed gratitude to Ministry of Railways for giving this special train to the region.

**CB/ANUPAM MISHRA/0418**